విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 08, సెప్టెంబర్ 2025

కదిలిన యంత్రాంగం ..

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: కోవెలకుంట్లలో జ్వరాలు తీవ్రతపై ఇంటింటి సర్వే కోవెలకుంట్ల పట్టణంలో జ్వరాల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న

విషయం విశాలాంధ్ర ఆదివారం ప్రచురించిన విషయం పాఠకులకు తెలిసింది. ప్రభుత్వ ప్రైవేటు వైద్యశాలల్లో జ్వరం బాధ్యతలతో కిక్కిరిసి ఉన్నాయి. దీనితో జిల్లా యంత్రాంగంలో కదలిక వచ్చింది ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది జ్వర బాధ్యతుల కోసం వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే చేపట్టారు. జ్వరాలు తీవ్రతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక తహసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి కోవెలకుంట్ల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు అధిగం కావడం తో దోమలు వ్యాప్తి చెంది ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని వైద్యసిబ్బంది తహసిల్దార్ కు వివరించారు.. హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని అందుకు తగిన చర్యలు చేపడతామని అధికారులు విలేకరులకు తెలిపారు.

చెంచుకాలనీలో విషజ్వరాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి పట్టణ శివారు లోని చాగలమ్మ చెంచుకాలనీలో విషజ్వరాలు ప్రబలాయి. స్థానిక కాలనీకి చెందిన దాదాపు 15 మంది చిన్నారులు విషజ్వరాల బారిన పడ్డారు. కాలనీలో దోమల బెడద, పారిశుధ్య లోపంతో కాలనీలోని చిన్నారులు, విద్యార్థులు, చెంచులు జ్వరాలబారిన పడి మంచం పట్టారు. చెంచుకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో చదివే 13 మంది విద్యార్థులు విషజ్వరాల బారిన పడి గత 5రోజులుగా పాఠశాలకు కూడా వెళ్లడం లేదు. అధికారులు స్పందించి స్థానిక కాలనీలో పారిశుధ్య మెరుగుకు చర్యలు చేపట్టి, వైద్యశిభిరం ఏర్పాటు చేసి చెంచుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని కాలనీ చెంచులు కోరారు.

గ్యాస్ సిలిండర్ లీక్

తప్పిన పెను ప్రమాదం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల మస్తానయ్య దర్గా సమీపంలో ఆదివారం ఉదయం గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి మంటలు వ్యాపించాయి. అదృష్టవశాత్తు టీ దుకాణంలో పబ్లిక్ ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది. దుకాణంలోని సరుకులు సామాగ్రి పూర్తిగా మంటల్లో ఆహుతి అయ్యి దగ్ధం అయ్యాయి. ఈ దుకాణంలో మంటలు వ్యాపించడంతో భయానక వాతావరణం నెలకొన్నది. గ్రామస్తులు మంటలను అదుపు చేసి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా కట్టడి చేయడంతో సమీప కాలనీ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

అన్నదాత పోరు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై అన్నదాత పోరుపై 9న నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ ఇసాక్ బాష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ భాష, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమైందని, రైతులకు మేలు చేయాలనే ఆలోచన కనిపించడం లేదని విమర్శించారు. రైతులు నిరంతరం నష్టపోతున్నారని, గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మిర్చి, మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్తే కట్టుదిట్టమైన ఆంక్షలు విధించారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని, రైతుల తరపున పోరాడి వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఇసాక్ భాష హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైర్‌పర్సన్ మాబున్నీసా, ఉపాధ్యక్షులు అమీర్, డాక్టర్ శశికళ రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణమోహన్, శాదిక్ భాష, మేష చంద్రశేఖర్, వైసిపి నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు కారు రవికుమార్, వైసిపి జిల్లా లీగల్సేల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, వైసీపీ జిల్లా సెక్రెటరీ హరి, వైసిపి నాయకులు మాజీ కౌన్సిలర్స్ జాకీర్ హుస్సేన్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి ప్రారంభమై ఆర్డీవో కార్యాలయం వరకు సాగుతుందని తెలిపారు.

నంద్యాలలో రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలో సెప్టెంబర్ నెల 13, 14వ తేదీలలో ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం, ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ నిర్వహణలో జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొనే రాష్ట్ర జట్టు ఎంపిక కోసం శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ వివేకానంద ఆడిటోరియంలో రాష్ట్ర స్థాయి రాపిడ్ అండ్ బ్లిట్జ్ వేరు వేరు విభాగాలలో చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్.జి. రవికృష్ణ, కార్యదర్శి జి. రామసుబ్బారెడ్డి, టోర్నమెంట్ డైరెక్టర్ ఎం పి రాజేష్‌లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు కుమారి ముని నాగలక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహించబడుతున్నవని, క్రీడాకారుల భోజనం వసతి, మెమొంటోలను ముని నాగలక్ష్మి, బేతంచర్ల పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ ఎంపీ రాజేష్ సౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి వివిధ జిల్లాల క్రీడాకారులు హాజరవుతున్నారు. ఈ నెల 9 వ తేదీ సాయంత్రం 6 గంటల లోపు ఏపీ చెస్ వెబ్ సైట్‌లో ఎంట్రీలు నమోదు చేసుకోవాలని ఇతర వివరాలకు 9010451585 నెంబరును సంప్రదించాలాన్నారు.

పీజీ, ఐ సెట్ రెండో దశ కౌన్సెలింగ్ నిర్వహించాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: పీజీ కోర్సులకు కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించాలని, ఐసెట్ రెండో దశ కౌన్సిలింగ్ జరపాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చందు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సమావేశంలో చందు మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు స్పందించి పీజీ కౌన్సిలింగ్ ప్రక్రియ తక్షణమే ప్రారంభించి ఐసెట్ ద్వారా ఎంబీఏ ఎంసీఏ కోర్సులకు రెండో దోశ కౌన్సిలింగ్, ఎంసెట్ మూడోదశ కౌన్సిలింగ్ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, శ్రావణ్,బ్రహ్మం,సుదర్శన్,సలీంలు పాల్గొన్నారు.

నంద్యాలలో ట్రావెల్స్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాలలో అల్-సావుద్ ట్రేడర్స్ హజ్, ఉమ్రా టూర్స్, ట్రావెల్స్ కార్యాలయాన్ని మైనారిటీ శాఖ మంత్రి ఫరూక్, ముఫ్తీ అనీస్ అహ్మద్,ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎస్డీపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ భాష హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ ఉమ్రా పుణ్యయాత్ర ప్రతి ముస్లింకి గొప్ప ఆధ్యాత్మిక అనుభూతి అని, ఈ సేవలను సౌకర్యవంతంగా అందించడానికి నంద్యాలలో ప్రత్యేక కార్యాలయం ప్రారంభించడం ఒక గొప్ప పనిగా భావిస్తున్నానని పేర్కొన్నారు. హఫీజ్ అతావుల్లా ఖాన్ ఈ ప్రయత్నం సమాజానికి మేలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం పెద్దలు, బంధుమిత్రులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని హఫీజ్ అతావుల్లా ఖాన్ కు అభినందనలు తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండలంలోని స్థానిక గోటూరు సంజీవ రెడ్డి జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళము ఘనంగా నిర్వహించారు. 2000-2002 సంవత్సారములో గోటూరు సంజీవ రెడ్డి జూనియర్ కళాశాలలో విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు వారి పూర్వ కళాశాల విద్య బోధన, బోధనేతర బృందంతో ప్రిన్సిపాల్ సుబ్బారెడ్డి ముఖ్య అదితిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులకు చదువు చెప్పిన గురువులకు వారికీ విద్యార్థిని విద్యార్థులు పద పూజ చేసి వారికీ శాలువలు,పూలదండలతో సత్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పార్వతి, మద్దిలేటి ,భాస్కర్,మహేశ్వర రెడ్డి,శ్రీను,శ్రీనివాసులై,మునిరెడ్డి నిర్మల ,బోధనేతర సిబ్బంది పుల్లయ్య రామకృష్ణ, వెంకటయ్య పూర్వ విద్యార్థిని విద్యార్థులు 100 మంది పాల్గొని విజవంతం చేశారు.

చంద్రగ్రహణం సందర్భంగా ఆలయం మూసివేత

విశాలాంధ్ర - బనగానపల్లె: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దర్శనం నిలిపి వేస్తున్నట్లు ఆలయ ఈవో,అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి, ఆలయ పండితులు తెలిపారు. మధ్యాహ్నం 1-30 నిమిషాల నుండి సోమవారం ఉదయం 4 గంటల వరుకు ఆలయం మూసివేసి సోమవారం ఉదయం 4 గంటల నుంచి ఆలయ శుద్ధి పుణ్యహవచన, నిత్య పూజ అనంతరం 7 గంటలకి మహా మంగళ హారతి, భక్తులకి అనంతరం యథా విధిగా భక్తులకి దర్శనం కల్పిస్తున్నట్లు తెలిపారు.

భారీగా తగ్గిన కంది సాగు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల పరిధిలో వర్షాధారంగా రైతన్నలు సాగు చేసే కంది పంట విస్తీర్ణం భారీగా తగ్గింది. గతేడాది ఖరీఫ్ తో పోలిస్తే పావల వంతు కూడా సాగు కాలేదు. మండల వ్యాప్తంగా సాధారణంగా కంది సాగు 900 ఎకరాలు ఉంటే నేడు మాత్రం 500 ఎకరాలకు మించలేదు. గతేడాది దాదాపు 1900 ఎకరాలు రైతన్నలు కంది పంటను సాగు చేశారు. మండల వ్యాప్తంగా మే నెలలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షం కురిసిన జూన్ ప్రారంభం నుండి జులై మాసం వరకు సరైన వర్షాలు లేకపోవడం కూడా సాగు విస్తీర్ణం తగ్గడానికి మరో కారణమైంది. కంది సాగు అదునుకు వర్షాలు లేకపోవడంతో రైతన్నలు పంట సాగుకు దూరమయ్యారు. మండలంలోని మదనంతపురం,చింతలాయిపల్లి, అబ్దుల్లాపురం కోర్నాసుపల్లి, తోళ్లమడుగు, ఉమ్మాయిపల్లి,పెట్నికోట, కొలిమిగుండ్ల, మీర్జాపురం తదితర గ్రామాలలోని రైతన్నలు వర్షాధారంగా కంది పంటను సాగు చేస్తుంటారు. గతేడాది భారీగా సాగుచేసిన దిగుబడి తగ్గడంతో పాటు సరైన గిట్టుబాటు ధర లేక చాలా మంది రైతన్నలు నష్టపోయారు. దీనికితోడు సాగు ఖర్చులు కూడా విపరీతంగా పెరగడంతో కందిపై విముఖత కనపరుస్తున్నారు. సాధారణ మార్కెట్లో సామాన్యులకు అందనంత రేటు కంది బేడలకు ఉన్న రైతుల దిగుబడి వచ్చేసరికి మాత్రం ధర పాతాళంలోకి పడిపోతున్నది. ఈ ఏడాది జనవరిలో కంది దిగుబడి వచ్చేసరికి మార్కెట్లో ధర క్వింటా రూ.6వేలలోపే పలకడమే గగనం అయిపోయింది. రైతన్నలు కందికి గుడ్ బై చెబుతూ మొక్కజొన్న సాగు వైపు ఆసక్తి కనపరుస్తున్నారు. పత్తి, ఆముదం తదితర పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోతున్నది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పేద ప్రజలు ఆపదలో ఉంటే నేనున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి మనసుకు నిదర్శనమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ అన్నారు. ఆదివారం టీడీపీ కార్యాలయం నందు 29 మంది లబ్ధిదారులకు 28లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఎక్కువ ఆక్సిడెంట్స్, అనారోగ్య కారణాల వల్ల వచ్చే వారికి ఆరోగ్యం విషయంలో అజాగ్రత్త వహించకుండా జాగ్రత్తలు వహించాలని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పేద ప్రజలు ఏదైనా ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నా, లేదా ఆరోగ్య పరంగా ప్రాణాల మీదకు వచ్చినప్పుడు అత్యవసరంగా ఆపరేషన్లకు కావల్సిన డబ్బు లు లేకపోవడం, వారి స్థోమతకు మించి ఖర్చు చేయాల్సి వచ్చినప్పుడు నాకు విన్నవించుకున్న సందర్భంలో వారి ఆవేదన విని, అప్పటికప్పుడు దగ్గరుండి సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారన్నారు. అలా పేదవారి ఆపరేషన్ల ఖర్చుకు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 29 మందికి వచ్చిన 28 లక్షల రూపాయలను చెక్కుల రూపంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే ఇప్పటివరకు 153 మంది లబ్ధిదారులకు రూ.కోటి 30 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై పోరాటం చేస్తున్న అన్నదాత రైతన్నకు మద్దతుగా నందికొట్కూరు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దారాసుధీర్, వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోస్టర్లు విడుదల చేశారు. ఈ నెల 9 తేదిన ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయం వద్ద ఉద్యమం చేపట్టే నేపథ్యంలో, నందికొట్కూరు నియోజక వర్గం నుండి వైసిపి నాయకులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్, నందికొట్కూరు మండల కన్వీనర్ అశోక్ రెడ్డి,ప్రచార కమిటి జిల్లా అధ్యక్షులు కొకిల రమణారెడ్డి,మైనారిటి నాయకులు జబ్బార్, తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. ఆదివారం అన్నదాత పోరు పోస్టరను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో విఫలమైందని గ్రామాలలో యూరియా అరకొరగా పంపిణి చేస్తున్నారని రైతులు వాపోతున్నారని 9 వ తేదీ ఆర్డిఓ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు తరలి వచ్చి నిరసన కార్యక్రమంలో పాల్గొనాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల,పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

అహెూబిలం దేవస్థానానికి కియా కారు విరాళం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహెూబిలం క్షేత్రానికి భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు ఆదివారం రూ.20 లక్షలకు పైగా విలువచేసే కియా 7 సీటర్ కారును విరాళంగా అందజేశారు.

ఈ సందర్భంగా దేవస్థానం మనియార్ సౌమ్యనారాయణకు ఎస్బిఐ అధికారులు వాహన కాలాన్ని అందజేశారు. అనంతరం ఎస్బిఐ అధికారులు లక్ష్మీనరసింహస్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వారికి లక్ష్మీనరసింహస్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

కూటమి ప్రభుత్వంపై అక్కసుతోనే వైసీపీ డ్రామాలు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై వైసీపీ అక్కసుతో రోజుకో కుట్రతో పూర్తిగా బరితెగించిందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కుట్రలో భాగంగానే ఎన్డీయే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు అన్నదాత కష్టాల పేరుతో ఆత్మహత్య డ్రామా ఆడించిందన్నారు. ఉల్లిధరలు తగ్గాయంటూ వైసీపీ కార్యకర్తలతో ఆత్మహత్య డ్రామా ఆడించి ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేసేందుకు కుట్రలు పన్నారన్నారు. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజవకవర్గం పోలకల్ గ్రామంలో మద్యం బాటిల్ తో ఆత్మహత్య డ్రామా ఇందులో భాగమేనని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మండిపడ్డారు. పండించిన ఉల్లిని కనీసం మార్కెట్ కూడా తేకుండా గిట్టుబాట ధర లేదు అంటూ వీడియో రికార్డ్ చేసి ఉల్లికి గిట్టుబాటు ధర లేక పురుగుమందు తాగి చనిపోతున్నాం అంటూ సెల్ఫీ వీడియోతో రైతుల్లో భయాందోళనలు రేకెత్తించేందుకు కుట్ర పన్నారన్నారు. ఖాళీ పురుగుమందుల సీసాలో మద్యం కలుపుకుని తాగి ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ సెల్ఫీ వీడియోతో నాటకాలడారని ఆరోపించారు. డ్రామా ఆడిన ఇద్దరూ మార్కెట్ యార్డు డైరెక్టర్ అనుచరులు, వైసీపీ కార్యకర్తలేనని, ఖాళీ చేసిన పురుగుమందుల సీసాలో మద్యం తాగి వాళ్లకు వాళ్లే అంబులెన్స్‌కు కాల్ చేసుకున్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం నాటకం ఆడిన వారి పరిస్థితి బాగానే ఉందని అతిగా మద్యం సేవించడం వల్లే ఇబ్బంది పడినట్లు వైద్యులు తెలిపారన్నారు. ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాల్చేయడానికే ఈ నాటకం అని అధికారులు ప్రాథమికంగా తేల్చారన్నారు. వీరి వెనుక ఎవరు ఉన్నారు..వీరి అసలు ఉద్దేశ్యం ఏంటి అనేది పూర్తిగా దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

నల్లమలలో రహదారి ప్రమాదం..

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని నల్లమల అటవీలో గల నంద్యాల గిద్దలూరు జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రహదారి ప్రమాదంలో వెంకటేశ్వర్లు అను ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడినట్లు ప్రయాణికులు తెలిపారు. ఆర్టిసి బస్సు ద్విచక్రం వాహనం ఎదురెదురుగా సర్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలో ఢీ కొనగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. వాహన రాకపోకలకు సుమారు రెండు గంటల పాటు తీవ్ర అంతరాయం ఏర్పడిందని పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వాహన రాకపోకలను పునరుద్ధరించినట్లు గాయపడ్డ వ్యక్తిని నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ప్రయాణికులు పేర్కొన్నారు.

రైతు సంక్షేమం ప్రభుత్వానికి పట్టదా..!

విశాలాంధ్ర - మిడుతూరు: రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరించిందని మిడుతూరు జడ్పిటిసి సభ్యుడు పర్వత యుగంధర్ రెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తువ్వ శివరామకృష్ణారెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తువ్వాలోకేశ్వర్ రెడ్డిలు అన్నారు. ఆదివారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వర్ రెడ్డి స్వగృహంలో అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ మాజీ చైర్మన్ నాగ తులసి రెడ్డి, ఎంపీటీసీ హరి సర్వోత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ పేరెడ్డి నారాయణరెడ్డి, మల్లు శివ నాగిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రామలింగారెడ్డి, పుల్లయ్య, కాటం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు యూరియాను అందిస్తాం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, ప్రతి రైతుకు యూరియాను అందిస్తాం అని వ్యవసాయ శాఖ ఏడి సుధాకర్, ఏవో కలిమున్నిసా అన్నారు. ఆదివారం అవుకు రైతు సేవా కేంద్రం వద్ద రెవెన్యూ

మరియు పోలీసుల సమన్వయంతో వ్యవసాయ అధికారులు రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏవో కలి మున్నిసా మాట్లాడుతూ అవుకు మండలానికి మొదటి విడతలో భాగంగా 250 టన్నుల యూరియా రైతులకు అందించామని,రెండో విడుదల భాగంగా 239.31 టన్నుల యూరియాను రైతులకు అందించామని అన్నారు. ఇంకా అవుకు మండలానికి దాదాపుగా 500 టన్నుల యూరియా అవసరమ ఉంటుందని ఉన్నతాధికారులకు నివేదికలు పంపించామని అన్నారు. రైతులు అవసరమైన మేరకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, నిల్వ ఉంచరాదు అని అన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అక్రమాలకు తావు లేకుండా యూరియాను పంపిణీ చేస్తున్నామని అన్నారు. అవుకు గ్రామానికి కేటాయించిన 23.94 టన్నుల యూరియాను పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంగళరెడ్డి, వీఆర్వో హైదర్, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

కళారాధనలో ఉత్తేజ భరిత దేశ భక్తి బృంద నృత్యాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : కళారాధన, నంద్యాల ఆధ్వర్యంలో

సాంస్కృతిక శాఖ, సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో ఐఎంఏ, లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో ఈనెల 1వ తేదీ నుండి జరుగుతున్న మాతృభూమికి కళార్చన పోటీలలో ఆదివారం ఆధునిక నృత్యాల పోటీలు, దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, జోనల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి జనార్ధన్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి రవిప్రకాష్ జ్యోతి ప్రజ్వలనతో ఆదివారం నృత్య ఉత్సవాల్ని ప్రారంభించారు.ప్రత్యేకమైన ఆకర్షణీయమైన రంగురంగుల దుస్తులలో, చక్కటి హావభావాలతో, సంగీతానికి అనుగుణంగా చేసిన నృత్య విన్యాసాలతో బాలల ప్రతిభ అధిక సంఖ్యలో హాజరైన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉత్తేజం కలిగించిన దేశభక్తి బృంద నృత్యాలు : ఆదివారం సాయంత్రం దేశభక్తి బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. ఉత్తేజ పూరితమైన దేశభక్తి గీతాలకు ప్రదర్శించిన నృత్యాలు తిలకించిన ప్రేక్షకులను ఉద్వేగ భరితం చేసాయి. బాలలు చత్రపతి శివాజీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, గాంధీ, నెహ్రూ ఏకపాత్రాభినయాలతో ఆహుతుల్ని తమ నటనా చాతుర్యంతో అలరించారు. విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు.

తాటిపాడు గ్రామంలో కార్డెన్ సర్చ్

- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు
- నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు వికాసం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. ఆదివారం మండలంలోని తాటిపాడు గ్రామంలో

స్థానిక ఎస్సై మల్లికార్జున పోలీస్ సిబ్బందితో కలసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ముందుగా గ్రామములోని అనుమానితుల గృహాలను తనిఖీలు చేశారు. గ్రామంలో తెలుగు పాండురంగ స్వామి అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిలువ ఉంచిన 20 క్వాటర్ బాటిల్లు, 3 కింగ్ ఫిషర్ బీర్ బాటిలను, తలారి యాసిన్ భాష అనే వ్యక్తి ఇంట్లో17 క్వటర్ బాటిల్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానపదంగా తిరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు. గ్రామంలో సారా మద్యం పేకట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన అల్లర్లు సృష్టించిన అట్టి వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. గ్రామ ప్రజలకు ఫోక్స కేసులు, చిన్నపిల్లలు మహిళలపై అఘాయిత్యాలు సైబర్ నేరాలు రోడ్డు ప్రమాదాలు హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో 10 ద్విచక్ర వాహనాల రికార్డులు పరిశీలించి సరైన పత్రాలు లేని ద్విచక్ర వాహన దారులకు ఫైన్‌లు వేశారు. పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల సంక్షేమం విస్మరిస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రైతన్నల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైసీపీ తలపెట్టిన అన్నదాత పోరు వాల్ పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా ఆర్.బి.కెల ద్వారా 250 రూపాయలు ప్యాకెట్ అమ్ముతున్నారని బ్లాక్ మార్కెట్లో 450 నడుస్తుంది అని ఆయన ఆరోపించారు. ఈ నెల 9న అన్నదాత పోరు కార్యక్రమాన్ని నంద్యాలలో తలపెట్టామని తాలూకాలోని రైతులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు కేడిసిసి మాజీ చైర్మన్ నాసారి వెంకటేశ్వర్లు, సింగం వెంకటేశ్వర్ రెడ్డి, గంగుల రామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, శివ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిరివెళ్ల గ్రోమోర్ సెంటర్లో యూరియ పంపిణీ

బారులు తీరిన రైతన్నలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని శిరివెళ్ల మెట్ట వీరారెడ్డి పల్లె రస్తావైపు గల మన గ్రోమోర్ సెంటర్లో కోరమండల్ కంపెనీ వారి యూరియా బస్తాలను ఆదివారం రైతులకు పంపిణీ చేశారు. మన గ్రోమోర్ సెంటర్లో యూరియా పంపిణీ జరుగుతున్నట్లు సమీప గ్రామ రైతులకు సమాచారం అందడంతో యూరియా కోసం రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చిన్న సన్న గారు మధ్యతరగతి రైతన్నలు అధికంగా తరలి రావడంతో ప్రతి రైతుకు పొలం విస్తీర్ణాన్ని బట్టి రెండు నుండి ఐదు బస్తాలను మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ మహేశ్వర రెడ్డి ఆన్లైన్ ద్వారా పంపిణీ చేశారు. రైతులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చినప్పటికీ ఎటువంటి తోపులాటలు ఘర్షణ వాతావరణం లేకుండా ప్రశాంతంగా స్టాక్ ఉన్నంతవరకు రైతులకు యూరియ పంపిణీ చేస్తున్నట్లు మహేశ్వర రెడ్డి తెలిపారు. యూరియా తీసుకొని వెళ్లేందుకు రైతులు ట్రాక్టర్లు ఆటోల వంటి వాహనాలతో పెద్ద సంఖ్యలో తరలిరావడంతో మన గ్రోమోర్ పరిధిలోని రహదారి రద్దీ వాతావరణం తలపించింది. ప్రైవేట్ మార్కెట్ దుకాణాలలో యూరియా బస్తా 300 నుండి 500 రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన రైతన్నలకు నేడు మన గ్రోమోర్ సెంటర్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు యూరియాబస్తా 266 -50 రూపాయలకు పంపిణీ జరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మంచి పనులతో మరణాన్ని జయించవచ్చు

విశాలాంధ్ర - ఆదోని : అభివృద్ధి, సంక్షేమం, మంచి పనులతో మరణాన్ని జయించవచ్చు అని ఎమ్మెల్సీ బీటీ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం ఆదోని పబ్లిక్ రీడింగ్ రూమ్ (ఆదోని మర్చంట్ క్లబ్) 100 ఏళ్ల కార్యక్రమానికి ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఎమ్మెల్యే పార్థసారథి, ఎమ్మెల్సీ మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి, డీఎస్పీ హేమలత ముఖ్య అతిథుల హాజరయ్యారు. మర్చంట్ క్లబ్ 100 ఏళ్ల వార్షికోత్సవ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో పరిపాలించిన ప్రజాప్రతినిధులు నేడు భూమి మీద లేనప్పటికీ నెహ్రూ, ఇందిరా గాంధీ, స్వర్గీయ నందమూరి తారకరామారావు మహా నేతలు ప్రజలకు చేసిన సేవలతో చిరస్థాయిగా నిలిచిపోయి మరణాన్ని జయించారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ స్థాపించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని అన్నారు. మనం చేసే మంచి పనులు చిరస్థాయిగా నిలిచిపోతాయని, ఆదోని పబ్లిక్ రీడింగ్ రూమ్ 100 ఏళ్ల వార్షికోత్సవం జరుపుకోవడంలో ఎంతోమంది కృషి ఉండడం వల్లే కార్యక్రమం దిగ్విజయంగా జరిగిందన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడారు. అనంతరం మర్చంట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాట్మెంటన్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు కప్పులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్చంట్ క్లబ్ ఉపాధ్యక్షుడు దేవి శెట్టి ప్రకాష్, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, క్లబ్ సభ్యులు విశ్వనాథ్ రెడ్డి, రాయచోటి సుధాకర్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ శ్రేయస్సుకు పాటుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సుకు పాటుపడేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య సూచించారు. ఆదివారం స్థానిక శాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఎస్టియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్ధన, రాష్ట్ర కౌన్సిలర్స్ కొత్తపల్లి సత్యనారాయణ, కుంపటి నారాయణ, రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ శ్రేయస్సులో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఆర్థికంగా ఎదిగేలా కృషి చేయాలని సూచించారు. ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె. జనార్ధన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగేలా, నైతిక విలువలు పెంచే విధంగా విద్యా బోధన చేయాలన్నారు. ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ కొత్తపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయులపై బోధ నేతర భారం పడేవిధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం సరైంది కాదన్నారు. అనంతరం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయనీ అవార్డు గ్రహీతలు వినుత, కళ్యాణి కుమారి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు మారుతి, చంద్ర మోహన్‌లను ఎస్టియు మండల శాఖ, స్నేహితులు, బంధుమిత్రులు, శాంతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఎస్ టి యు మండల అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బలరాముడు, ఎస్టియు నాయకులు, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ డ్రామాలు..!

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ఆదివారం ఓ ప్రకటలో అన్నారు. తమ ప్రభుత్వం క్వింటం ఉల్లిని రూ.1200 కొనుగోలు చేస్తుందని ఇదివరకే సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించినట్లు గుర్తు చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతలు ఈ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదన్నారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. ఇది చూసి తట్టుకోలేని వైసీపీ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేసేందుకు డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు.

ఆత్మ రక్షణకు కరాటే సాధన

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల: కర్నూలు జిల్లా ఉషూ అసోసియేషన్ అధ్యక్షులు బిజినేపల్లి సందీప్ టీజీవి టీజీబీ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆదివారం నాడు పెద్ద మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బెల్టు గ్రేడింగ్ టెస్టులు 25మంది చిన్నారులకు నిర్వహించినట్లు డైరెక్టర్ టి.శ్రీనివాసులు తెలిపారు. ముఖ్య అతిథులుగా జిల్లా ఉషూ అసోసియేషన్ అధ్యక్షులు బిజినేపల్లి సందీప్. విచ్చేసి మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కరాటే వల్ల పట్టుదల ఏకాగ్రత మెమొరీ పవర్ సాహసం పెరుగుతుందని ప్రత్యేకంగా మహిళలు నేర్చుకుంటే మీరు ఎక్కడికి వెళ్లినా ఆత్మ రక్షణకు తోడ్పడుతుందని అన్నారు అనంతరం కలర్ బెల్ట్‌లు సాధించిన విద్యార్థులకు బెల్టులను సర్టిఫికెట్లను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సి శ్రీనివాస వర్మ ఎగ్జామినర్లుగా క్రాంతి హేమలత పాల్గొన్నారు.

బస్సు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-హొళగుంద: ఆదోని నుండి హొళగుంద, హెబ్బూరు కొట్టాలమీదుగా సిరుగుప్ప వరకు కొత్త బస్సు నడపాలని టిడిపి నాయకులు కొడాలి వేణుగోపాలరావు, ఎం.శ్రీనివాసరావు ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. గ్రామానికి నాలుగు కోట్ల రూపాయలతో కొత్త రోడ్డు వేశామని అయితే ఇంతవరకు బస్సు సౌకర్యం నోచుకోలేదని అన్నారు. తమ గ్రామం మీదుగా ఆదోని నుండి సిరుగుప్పకు కొత్త బస్సు నడిపితే ప్రజలకు ఎంతో అనుకూలం ఉంటుందని అన్నారు. అలాగే విద్యార్థుల ఉన్నత చదువులకు మేలు కలుగుతుందని స్పష్టం చేశారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి తవ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ఇతర వాహనాల ఆధారంతో గ్రామాలకు ప్రజలు రాకపోకలు కొనసాగిస్తు న్నారని అన్నారు. సంబంధిత డిపో మేనేజర్ చర్యలు తీసుకుని కొత్త బస్సు నడపాలని విజ్ఞప్తి చేశారు.

పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - చిప్పగిరి: గ్రామీణ ప్రాంతాలలో దేవాలయాల పరిశుభ్రతతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని చిప్పగిరి ఎస్సై శ్రీనివాసులు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైనచిప్పగిరి గ్రామంలోని శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ యువకులతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయి అన్నారు. దేవాలయాల ఆవరణలో ఆయా గ్రామాల ప్రజలు కానీ ఇతరులు కానీ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అట్టి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పోలీస్ సిబ్బందితోపాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని కె.నాలాపురం గ్రామంలో సర్పంచ్ జె.నయోమి అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఆదివారం కె.నాగలాపురంలో నిర్వహించే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జె సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడిసిసి చైర్మన్ డి.విష్ణువర్ధన్, సహకారంతో రూ.3.50 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ నిధులతో సిసి రహదారులు, మురుగు కాలువలు చేపడుతున్నట్లు సర్పంచ్ నయోమి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కె. మీనా, వార్డు మెంబర్ అయ్యమ్మ, ఖాజా హుస్సేన్, అశోక్, లోక్ రాజ్, హైమావతమ్మ, సీనియర్ టిడిపి నేత గోపాల్ రెడ్డి, అధ్యక్షుడు సాగునీటి సంఘం అధ్యక్షుడు ధర్మ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితిలో సిబ్బందిని నియమించండి

విశాలాంధ్ర-హొళగుంద: హొళగుంద మేజర్ పంచాయతీకి పూర్తిస్థాయి సిబ్బంది నియమించాలని సర్పంచ్ రంగమ్మ ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. నోటిఫైడ్ పంచాయతీలో శానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ మేస్త్రి, బిల్ కలెక్టర్, నైట్ వాచ్మెన్, అటెండర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం కోటి రూపాయల ఆదాయ, ఖర్చుల వ్యవహారం జరుగుతుంది. 15300 మంది ఓటర్లు దాదాపు 40 వేల మంది జనాభా ఉన్నా... పంచాయితీలో సిబ్బంది లేకపోవడంతో సమస్య తీవ్రంగా ఉందని సర్పంచ్ ఆరోపించారు. జిల్లా కలెక్టర్ నోటిఫైడ్ మేజర్ పంచాయతీలు పూర్తిస్థాయి సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ రంగమ్మ విజ్ఞప్తి చేశారు. పంచాయతీలో సర్పంచ్ రంగమ్మ, ఉప సర్పంచ్, 16 మంది వార్డ్ మెంబర్లు పదవిలో కొనసాగుతున్నారు. పంచాయతీకి పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. రెగ్యులర్ బిల్ కలెక్టర్ లేక కాంట్రాక్ట్ వ్యక్తులే ఇంటి పన్నులు, కొళాయి పన్నులు, అంగళ్ల లైసెన్సులను వసూలు చేస్తున్నారు. గ్రీన్ అంబాసిడర్‌లు, కాంట్రాక్ట్ ఉద్యోగులే పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిపై పర్యవేక్షించడానికి శానిటరీ మేస్త్రి పోస్ట్ ఖాళీగా ఉంది. ప్రజారోగ్యం కాపాడడానికి శానిటరీ ఇన్స్పెక్టర్ ఉంటే ఎంతో అనుకూలమవుతుందని స్పష్టం చేశారు. పంచాయతీలో పోస్టులు ఖాళీగా ఉండటంతో.. ప్రస్తుతం జూనియర్ అసిస్టెంట్ బి.రాజశేఖర్ గౌడ ఇంచార్జ్ గ్రామ కార్యదర్శిగా ఒకే ఒక్కడిగ పనిచేస్తున్నారు.

ఉల్లి రైతులు ఆందోళన చెందవద్దు : కలెక్టర్

- ఉల్లి రైతులకు రూ.1200ల మద్దతు ధర
- జిల్లాలో యూరియా కొరత లేదు
- సమస్యల పరిష్కారం కోసమే "పల్లెకు పోదాం"
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ఉల్లి రైతులు ఆందోళన చెందనవసరం లేదని, మార్కెట్ యార్డ్‌కు వచ్చిన ఉల్లి రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.1200ల మద్దతు ధర ఇస్తుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యూరియా సరఫరా, ఉల్లి కొనుగోలు, పల్లెకు పోదాం అంశాలపై జిల్లా కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం దాదాపు 31 వేల ఎకరాల్లో ఉల్లి పంటను రైతులు సాగు చేశారన్నారు. దాదాపు 1.50 లక్షల టన్నుల ఉల్లి పంట దిగుబడి వస్తుందన్నారు. ఇప్పటికీ మార్క్ ఫెడ్,మార్కెట్ యార్డుల ద్వారా 11 వేల 174 టన్నుల ఉల్లిని కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మద్దతు ధర టన్ను ఉల్లికి 1200 రూపాయలను ప్రకటించడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రస్తుతం యూరియా కొరత లేదని కలెక్టర్ తెలిపారు. ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి రెండు రోజులకోసారి కలెక్టర్‌లతో సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రస్తుతం 3వేల 200 టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు.తొలుత కొన్ని మండలాలలో యూరియా సమస్యలు వచ్చాయని, సంబంధిత సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు యూరియా అమ్మే వారిని, తెలంగాణ, కర్ణాటక సరిహద్దులకు అక్రమంగా సరఫరా చేసే వారిపై 5క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అన్ని బార్డర్ చెక్పోస్టుల వద్ద పోలీస్ సిబ్బందితో పాటు ఎక్సైజ్, విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారులతో చెక్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్‌తో కలిసి జాయింట్ రైడ్‌లు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఉల్లిని ప్రభుత్వం ప్రకటించిన ధరకు కొనుగోలు చేయడం జరుగుతోందని, తప్పుడు సమాచారాన్ని వ్యాపింపచేస్తు న్నారని, అలాంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎస్పీ సూచించారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని ఎస్పీ సూచించారు.

నందవరంపై మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట ప్రత్యేక దృష్టి..!

- చాప కింద నీరులా పాత వర్గంతో మంతనాలు
- గ్రామాలా నాయకులతో నేనున్నా అంటూ హామీ
- ఎమ్మెల్యే టికెట్‌పై నమ్మకంతో ముందుకు
- సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికలతో రీ ఏంట్రీ..!

విశాలాంధ్ర - నందవరం : పెద్దాయన, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మరోసారి రాజకీయాల్లోకి రీఎంట్రీ ఉన్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 15 నెలలు ఎక్కడ రాజకీయాల్లో కనిపించని మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఏకంగా నందవరం మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి, గ్రామాల్లోని పాత వర్గం నాయకులతో మంతనాలు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆయన రాజకీయ రీ ఎంట్రీతో ఎమ్మిగనూరు తాలూకు రాజకీయ ముఖ చరిత్ర మారిపోయే అవకాశాలు ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 70 పదుల వయసులో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడి, ఇప్పటి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డిపై భారీ మెజార్టీతో గెలిచారు. ఎర్రకోట 2024 ఎన్నికల్లో టికెట్ ఆశించిన దక్కకపోవడంతో ప్రస్తుత వైసీపీ ఇంచార్జ్ బుట్టా రేణుకమ్మకు మద్దతుగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఎన్నికల్లో బుట్ట రేణుకమ్మ ఓడిపోవడంతో పెద్దాయన చెన్నకేశవరెడ్డి కూడా నీటి సంఘం ఎన్నికల్లో తప్ప, ఎక్కడ రాజకీయంగా సమావేశాల్లో కల్పించలేదు. అయితే గత కొద్ది నెలలుగా ఆయన రాజకీయ వారసుడిగా పెద్ద మనువడును రాజకీయాల్లోకి తీసుకురావాలని అనుకోవడంతో ఎమ్మెల్యే టికెట్ కోసం ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారని, అందులో భాగంగానే నందవరం మండలంలోని వివిధ గ్రామాల్లోని పాత వర్గంతో ప్రత్యేకంగా మంతనాలు జరిపినట్లు ప్రచారం జరుగుతుంది. ఆ గ్రామాల నాయకులతో నేను మీ వెంట ఉన్నాను మీరు భయపడల్సిన అవసరం లేదని, టికెట్ తనకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారని కొంతమంది వైసీపీ నాయకులు అంటున్నారు. టికెట్ తనకే వస్తుందని ధీమాతో నాయకులను కలుపుకొని పోతూ సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో బలంగా ఉండేందుకు అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు నాయకులు చెప్తున్నారు. ఒకవేళ అదే జరిగితే మండలంలో ఉన్న చాలా మంది వైసిపి ప్రముఖ నాయకులు ఎర్రకోట వెంటే నడిచే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రస్తుత వైసిపి ఇన్చార్జి బుట్ట రేణుకమ్మను ఎంపీగా పంపించి ఎమ్మెల్యే టికెట్ తనకే వచ్చే విధంగా రాష్ట్ర, జిల్లాస్థాయి నాయకులతో మంతనాలు చేస్తున్నట్లు ఆయన వర్గంలోని ముఖ్య నాయకులు అంటున్నారు. ఏదేమైనా ఎమ్మెల్యే టికెట్ ను పెద్దాయన, మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డికి వస్తే ఎమ్మిగనూరు వైసీపీలో పార్టీలోనే కాకుండా అన్ని రాజకీయ పార్టీలో కూడా రాజకీయ ప్రకంపనలు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కఠోర శ్రమతోనే విజయం సాధ్యం

డీఎస్సీ విజేతలకు ఘన సత్కారం

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆస్పరి : పుట్టుకతోనే ఎవరూ ప్రతిభావంతులు కాదని కఠోర శ్రమతోనే ఉన్నత విజయాలు అందుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు . ఆదివారం మండల పరిధిలోని కైరుప్పల గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర 2025 మెగా డీఎస్సీలో విజయం సాధించిన విజేతలకు సిపిఐ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. శాఖ కార్యదర్శి వీరేష్ అధ్యక్షతన జరిగిన అభినందన సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకమన్నారు. గ్రామం నుండి 6 మంది యువతి, యువకులు మెగా డీఎస్సీలో విజయం సాధించడం కైరుప్పల గ్రామానికే గర్వకారణం అన్నారు. విజేతలు తమ పట్టుదలతో సమాజానికి ఆదర్శంగా నిలిచారని, ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు నేటి యువతకు స్ఫూర్తి అని కొనియాడారు. ఈ అభినందన సభను విద్యా రంగంలో ప్రతిభను ప్రోత్సహించే దిశగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం యువత డీఎస్సీలో విజయం సాధించి ఉపాధ్యాయులుగా ఎన్నికైన సుధాకర్, మహేష్, విజయ్, భగవంతుప్ప, రాజేశ్వరి, అమృతలను చాలువా పూలు మాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సహాయ కార్యదర్శి రమేష్, వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర, గ్రామ పెద్దలు వీరేశ్ స్వామి, సుంకన్న, శ్రీనివాసులు, హనుమంతు, పులికొండ రామాంజనేయులు, ఉపసర్పంచ్ వెంకటేష్, విద్యా కమిటీ చైర్మన్ కాశీం, ఏఐవైఎఫ్ నాయకులు రెవెన్, సందప్ప, మల్లీ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవరగట్టులో బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర-హొళగుంద: నేరనికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో స్వామివారి భక్తుడు వాచ్మెన్ జయరాం నాయక్ స్వంత ఖర్చులతో 10బోర్డులను ఏర్పాటు చేశారు. దేవరగట్టులో ఆదివారం డోలుబండ, గిరిపై వెళ్లడానికి, పాదాల కట్ట, రాక్షస పడ, వనికేరి చెరువు తదితర ప్రదేశాలను భక్తులు సులభంగా గుర్తించి వెళ్లడానికి బోర్డులను ఏర్పాటు చేశామని భక్తుడు జయరాం నాయక్ తెలిపారు. పూజారులు గిరి మల్లయ్య స్వామి, మల్లయ్య స్వామి ప్రత్యేక పూజలు చేసి బోర్డులను ఆయా ప్రదేశాల్లో పాతారు. జయరాం నాయక్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో రూ.30 వేలు ఖర్చు చేసి పది బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో పూజారులు గిరి మల్లయ్య స్వామి, మల్లికార్జున స్వామి, గ్రామ పెద్దలు మల్లికార్జున, రాము నాయక్‌లు పాల్గొన్నారు.

13న తేదీన జాబ్ మేళా : టీజీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలు నగరంలోని సుంకేసుల రోడ్డులోని సెయింట్ జోసెఫ్ కాలేజీలో ఈనెల 13వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఆదివారం నగరంలోని మంత్రి కార్యాల యంలో జాబ్ మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సుంకేసుల రోడ్డులో ఉన్న సెయింట్ జోసెఫ్ డిగ్రీ,పీజీ కళాశాలలో జాబ్ మేళా ఉంటుందన్నారు. 21కు పైగా బహుళ జాతీయ కంపెనీలు వస్తాయని ఫ్రెషర్స్‌తో పాటు అనుభవం కలిగిన అభ్యర్థులు కూడా హాజరు కావచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.15వేల నుండి రూ.30వేల వరకు వేతనం, ఇతర అలవెన్సులు ఉంటాయన్నారు. నిరుద్యోగ యువతీ, యువకులు అందరూ తప్పకుండా ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్. ఆనంద్ రాజ్ కుమార్, ప్లేస్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ సాయి తేజ, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అధ్యాపకుడుకి ఘన సన్మానం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అధ్యాపకులను గుర్తించి ఎం. సంతోష్ కుమార్ రాష్ట్ర ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకోవడం జరిగింది. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు అభ్యుదయ దళిత సేవా సంఘం ఆధ్వర్యంలో సీనియర్ అడ్వకేట్ చంద్రయ్య అధ్యక్షతన ఉత్తమ అధ్యాపకుడు సంతోష్ కుమార్ కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. డీఎస్సీ ఫలితాల్లో పాఠశాల అసిస్టెంట్ ఇంగ్లీష్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో నాలుగో ర్యాంకు సాధించిన చుక్క సురేష్ కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా అభ్యుదయ దళిత సేవా సంఘం ప్రధాన కార్యదర్శి కల్లుపోతుల రంగన్న మాట్లాడుతూ ఉపాద్యాయుడు భావిభారత రెండవ సమాజ నిర్మాతగా కీలక భూమిక పోషిస్తున్నాడని, సన్మాన గ్రహీతలు కూడా నవ సమాజ నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మాల జాతి సోదరులు సిఆర్ స్వామి, మల్లికార్జున,కుంకునూరు వీరేష్,ఎంసీ. సుంకన్న, నరసన్న, కల్లుబోతుల సురేష్ మాట్లాడుతూ మాల జాతి నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, విద్య పరంగా, సామజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.సమావేశంలో మాల జాతి కులస్తులు పాల్గొన్నారు.

టమోటా పంటకు మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: టమోటా పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజ కవర్గ ఇన్చార్జి క్రాంతి నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ మార్కెట్ యార్డుకు విక్రయానికి తీసుకొచ్చిన టమోటాలను పరిశీలించి, టమోటా రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వెనుకబడ్డ పత్తికొండ నియోజకవర్గంలో ఈ ప్రాంత రైతులు టమోటా పంటను విస్తారంగా సాగు చేస్తారని, పంట చేతికి వచ్చాక గిట్టుబాటు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. టమోటా రైతులను ఆదుకునే విధంగా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తామని మండలంలోని కనక దిన్నె దగ్గర రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్, ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. జిల్లా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి టమోటా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

51 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని మున్సిపల్ నెహ్రూ మెమోరియల్ హై స్కూల్లో 1973-74 వ సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన వజ్రోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని అప్పటి విద్యార్థులు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, రామాంజనేయులు, రహిమాన్, దస్తగిరి అన్నారు. ఆదివారం నెహ్రూ మెమోరియల్ హై స్కూల్లో 51 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమానికి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్ ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అప్పటి విద్యార్థి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ 51 ఏళ్ల తర్వాత మిత్రులందరికీ చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. జీవితంలో ఎంత ఎదిగిన స్నేహితులు కలిసినప్పుడు మనసుకు కలిగే తృప్తి, ఆనందం మాటల్లో వర్ణించలేనిదని అన్నారు. చదువుకునే రోజుల్లో గురువులతో తోటి విద్యార్థులతో కలిసి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యా బోధనలు చేసిన ఉపాధ్యాయులు ఫిజికల్ సైన్స్ నాగరాజు, తెలుగు పండిట్ దస్తగిరి, బయాలజికల్ సైన్స్ శ్రీనివాసులు గురువులను ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. పూర్వ విద్యార్థులు షరీఫ్, ఈరన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సీ అవార్డులు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : నేషనల్ హుమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఇండియా గ్లోబల్ సంస్థ వారు విద్యా రంగంలో విశిష్ట సేవలను అందించిన అధ్యాపకులకు డాక్టర్ సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని ఆదివారం కర్నూలులోని చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం హాలు నందు నిర్వహించిన "సర్వే పల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సీ అవార్డు"లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన నేషనల్ హుమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, గ్లోబల్ సంస్థ అల్ ఇండియా నేషనల్ జనరల్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, విద్యా సంస్థల అధినేత కే.వి.సుబ్బా రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఐ.విజయ కుమార్ రెడ్డి, లయన్ దుర్గా నాగేశ్వరరావు, డి.యస్.పి. మహబూబ్ బాష, ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్ తదితరులు ప్రసంగిస్తూ అన్ని వృత్తుల వారిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, వారి సేవలను కీర్తిస్తూ, ఉపాధ్యాయ వృత్తి మహోన్నత మైనదని అన్నారు. ఈ సందర్భంగా కర్నూలు బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్. నాగస్వామి నాయక్, కళాశాల లెక్చరర్స్ రామకృష్ణ, విజయశేఖర్, మల్లికార్జున, జబీన్ అక్తర్, సుజాత, సోమేష్ సర్వే పల్లి రాధాకృష్ణన్ మెమోరియల్ ఎక్సలెన్సీ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది అవార్డు అందుకున్న అధ్యాపకులను అభినందించారు.

దిగుమతి చేసుకున్న ఐపీఎల్ యూరియా

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఆదోని రేట్ పాయింట్కు ఐపీఎల్ కంపెనీ నుండి మొత్తం 2680 టన్నుల యూరియాను వ్యవసాయ శాఖ దిగుమతి చేసుకున్నట్లు మండల వ్యవసాయ అధికారి బివిజి.సుధాకర్ తెలిపారు. ఆదివారం ఆదోని రేట్ పాయింట్ వద్ద గూడ్స్ నుంచి లారీల్లో తరలిస్తున్న యూరియాను ఆయన పరిశీలించారు. ఎమ్మిగనూరు మండలానికి 235టన్నులు,ఆదోని మండలానికి 119టన్నులు, మంత్రాలయం మండలానికి 83 టన్నులు, కౌతాళం మండలానికి 68 టన్నులు, హలారివి మండలానికి 62 టన్నులు ఇతర మండలాలకు మిగతా మొత్తాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఆదోని మార్క్ ఫెడ్ గోడౌన్లో ప్రస్తుతం 2230 టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు మార్క్ ఫెడ్ ద్వారా వరి సాగు చేస్తున్న గ్రామాల రైతు సేవ కేంద్రాలకు అవసరాన్ని బట్టి యూరియాను సరఫరా చేయడం జరుగుతుందన్నారు. యూరియా పట్ల రైతులు ఎట్టి పరిస్థితుల్లో ఆందోళన చెందవలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 08, సెప్టెంబర్ 2025

రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉంది

విశాలాంధ్ర - బనగానపల్లె: రైతుల పంటలకు సరిపడ యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి పేర్కొన్నారు. ఆదివారం నాడు స్థానిక వ్యవసాయ కార్యాలయంలో జిల్లా అధికారి మద్దిలేటి, కోయిలకుంట్ల ఏడిఈ సుధాకర్, బనగానపల్లె మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి కలిసి యూరియా అంశంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మద్దిలేటి మాట్లాడుతూ ఈ సంవత్సరం నంద్యాల జిల్లాలో 5,95,930 ఎకరాల భూమిని రైతులు సాగు చేయడం జరిగిందని, అలాగే ఈ సంవత్సరం ఎక్కువగా మొక్కజొన్న వరి సాగు చేశారని,వరి మొక్కజొన్నకు అధికంగా యూరియా వాడకం చేపట్టడంతో రైతులలో ఆందోళన చెంది అధికంగా యూరియాను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం జిల్లాకు 40,000 మెట్రిక్ టన్నులు యూరియా సరఫరా కాగా ఈ సంవత్సరం 48,000 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా అయిందన్నారు. గత రెండు రోజుల్లో 5200 మెట్రిక్ టన్నులు ఐపీఎల్ కోరమండల్ యూరియాను ఆర్.బి.కెల ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. 4100 మెట్రిక్ టన్నులు యూరియా రెండు మూడు రోజుల్లో జిల్లాకు వస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి, మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండి ఫరూక్ యూరియా పై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారన్నారు. ఏడిఏ సుధాకర్ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం లోని ఐదు మండలాలకు మొదటి విడతలో 2500 మెట్రిక్ టన్నులు ఆర్ బి కె ద్వారా 3700 మెట్రిక్ టన్నులు ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులకు ద్వారా రైతులకు సరఫరా జరిగిందన్నారు. రెండవ మూడో విడతలు యూరియా రావాల్సి ఉందన్నారు. సమగ్ర నివేదిక తయారు చేసి నేడు రేపు జిల్లా కలెక్టర్ రాజకుమారి అందిస్తున్నామన్నారు.

ఐట ఆధ్వర్యంలో ఐడియల్ టీచర్స్ అవార్డ్స్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : మిలాద్ ఉన్ నబీ, టీచర్స్ డే సందర్భంగా నంద్యాల జిల్లా ఐట ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐట ఐడియల్ టీచర్స్ అవార్డ్స్ 20 మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ప్రైవేట్ ప్రభుత్వ రంగం నుండి ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. ప్రస్తుత సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అను అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐటా రాష్ట్ర అధ్యక్షులు చాంద్ బాషా, ఐటా రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ హుసేన్, జిల్లా సలహాదారులు హాఫిజ్ జమాన్ ఆధ్వర్యంలో ఐట నంద్యాల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ సలీం ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ అధ్యక్షతన స్థానిక నేషనల్ ఇంగ్లీష్ మీడియం నందు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి 150 మందికి పైగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రైవేట్,ప్రభుత్వ విద్యాసంస్థల నుండి 20 మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఐడియల్ టీచర్లుగా ఎంపిక చేసి ఐటా నంద్యాల జిల్లా శాఖ తరపున వీరికి మెమొంటో, శాలువా సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. జమాతే ఇస్లామీ హింద్ అధ్యక్షులు అబ్దుల్ సమద్, ఆల్ మేవా రాష్ట్ర గౌరవాధ్యక్షులు అబులైస్, అపూట రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఐట వైస్ ప్రెసిడెంట్ హలీం సిద్ధికి, మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ కరీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అనేది జ్ఞానం, ఉద్యోగంతో పాటు మంచి విలువలను పెంపొందించినప్పుడే సమాజంలో శాంతి, ఐక్యత వర్ధిల్లుతుందని, సమాజ నిర్మాణంలో నైతిక విలువలు ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం రహీం,హుస్సేన్, కరీముల్లా, సుకూర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఫాతిమా, కన్వీనర్ షాకిర, బనగానపల్లె ఐట అధ్యక్షులు సికిందర్‌లు పాల్గొన్నారు.

బలిజ రత్న విన్నకోట నాగేశ్వరరావుకి నివాళి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : బలిజ సంఘం వ్యవస్థాపక సభ్యులు, రోపా సలహాదారులు కీర్తిశేషులు విన్నకోట నాగేశ్వరరావుకి రాయల అఫీషియల్స్ మరియు ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్ నందు సంస్మరణ సభ ఏర్పాటు చేసి వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రోపా కన్వీనర్ కోనేటి చంద్రబాబు, అధ్యక్షులు చింతలపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కోనేటి వెంకటేశ్వర్లు, కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు ఆర్జా రామకృష్ణ, బలిజ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి కప్పట్రాళ్ళ మోహన్ మాట్లాడుతూ విన్నకోట నాగేశ్వరరావు చాలా గొప్ప వ్యక్తిత్వం ఉన్న వారు అని కర్నూలు జిల్లా బలిజ సంఘం ప్రారంభించిన వారిలో ముఖ్యమైన వారు అని చెప్పారు. బలిజ సంఘీయులు అందరికీ ఇంటి నివాస స్థలాలను తక్కువ ధరకు ఇవ్వాలని దిన్నేదేవరపాడులో శ్రీకృష్ణదేవరాయ నగర్ ఏర్పాటు చేసి అతి తక్కువ ధరలకు ప్లాట్లు ఇచ్చారని, శ్రీ కృష్ణ దేవరాయ నగర్ ఏర్పాటు లో విన్నకోట నాగేశ్వరరావు గారు చాలా కృషి చేశారు అని చెప్పారు. బలిజ మెరిట్ విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్ పంపిణీ కోసం తమ వంతు సహకారం ఇస్తున్నారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ రామనాథ్, జనసేన పార్టీ కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్, సీనియర్ సంఘ నాయకులు ఎక్కంటి శ్రీనివాసులు, తుళువ గోపాల్, మలిశెట్టి దివాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానం పెంపొందించడమే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రజల్లో మూఢనమ్మకాలను పారద్రోలి విజ్ఞానాన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో జన విజ్ఞాన వేదిక ప్రతినిధుల సమావేశంలో గజల్ గాయకుడు, జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకుడు మహమ్మద్ మియా పాల్గొన్నారు. నంద్యాల ఆల్ మదద్ ఫౌండేషన్ కంప్యూటర్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన నంద్యాల జిల్లా జన విజ్ఞాన వేదిక ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర నాయకులు సురేష్, శేషాద్రి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దామోదర్, జిల్లా నాయకుడు మన్సూర్ భాష, ప్రభుత్వ హోమియో వైద్యులు డా.అరుణ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం లేని జన విజ్ఞాన వేదికను జిల్లాలో బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలో నంద్యాల జిల్లాలో నూతన కమిటీని ఏర్పాటు చేస్తామని, ఉత్తమ పౌర సమాజమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యమని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దస్తగిరి పర్ల, గ్రామీణ వైద్యులు యాకూబ్, నాగేశ్వరెడ్డి, శ్రీనివాస్ ప్రభుత్వ ఉపాధ్యాయులు మద్దిలేటి, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, నూర్ భాషా, జయపాల్, రహంతుల్లా రమేష్ జనవిజ్ఞాన వేదిక నాయకులు వెంకటసుబ్బయ్య, శంభు ప్రసాద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా మైదానంలో జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ మినీ అండర్-12 పోటీలలో తలపడే బాల, బాలికల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్ బాల్ చూసియేషన్ శాఖ కార్యదర్శి మహబూబ్ భాష తెలిపారు. 2013,2014, 2015లో జన్మించిన బాల,బాలికలు ఎంపికలో పాల్గొనవచ్చునని ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 14వ తేదీన డోన్ లోని కోట్ల స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి మినీ హ్యాండ్బాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటారని మహబూబ్ భాష తెలిపారు. జిల్లాస్థాయి ఎంపికలో పాల్గొనే ప్రతి క్రీడాకారులు రూ.10 రూపాయల దరఖాస్తు ఫీజు చెల్లించి ఎంపికలో పాల్గొనవచ్చునని తెలియజేశారు.

హిందువుల మనోభావాలు దెబ్బతీయొద్దు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : రాష్ట్రంలో హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా చేయవద్దని నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు ఘాటుగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వినాయక నిమజ్జనం సందర్భంగా వైసిపి నాయకులు మాంసాహార భోజనం పెట్టడం హిందువుల మనోభావాలు దెబ్బతినడమే అన్నారు. వైసిపి నాయకులకు హిందువులు అంటే ఎందుకు వివక్ష. గత వైసిపి ప్రభుత్వ హయంలో హిందూ దేవాలయాలు ధ్వంసం చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించారన్నారు. మతమార్పిడిలు చేయడంతోనే ప్రజలు వైసిపికి ఎన్నికల్లో గుణపాఠం చెప్పారన్నారు. ఎవరి దేవుడు వారికి ముఖ్యమని ఏ దేవుళ్ళ పండుగలో వారి మనోభావాలు దెబ్బతీయకూడదన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సెట్టింగ్ వేసి పూజలు చేసినప్పుడు కూడా హిందువుల మనోభావాలు దెబ్బ తిన్నాయన్నారు. హిందూ దేవుళ్లపై నమ్మకం లేకుంటే సైలెంట్ గా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలకు వైసిపి నాయకులు పూనుకుంటే హిందువుల ఆగ్రహానికి గురికావలసిందే అన్నారు. నందిగామలో మాంసాహారం వడ్డించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో హిందువుల పండుగల్లో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎల్లార్తి ఉరుసు వాల్ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-హొళగుంద: ఎల్లార్తి ఉరుసు సందర్భంగా ఆదివారం పోలీస్ స్టేషన్లో ఎస్సై దిలీప్ కుమార్, టిడిపి నాయకులు వీరన్న గౌడ, రాజేంద్ర గౌడ, బండప్ప, లింగప్ప, సర్దార్, దర్గా నిర్వాకుడు సాఫీర్ ఖాన్ , పోలీసులువాల్ పోస్టర్లు, బ్యానర్లను విడుదల చేశారు. ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఉరుసు ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. భక్తులకు తగిన వసతులు కల్పించాలని భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఉరుసు ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని విజ్ఞప్తి చేశారు18 తేదీన గంధం, 19 ఉరుసు, 20 జియరత్ కార్యక్రమాలు జరుగుతాయి.

ఇమామ్, మౌజన్ల బకాయిలు విడుదల చేయాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ఇమామ్ మరియు మౌజన్ లకు గత 11 నెలలుగా బకాయిలు చెల్లించకపోవడంతో నియోజకవర్గ మైనార్టీ ప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. ఆళ్లగడ్డ పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ ఈ నెల 8వ తేదీన నంద్యాలలో జరగబోవు లిఇమామ్ మరియు మౌజన్ల బకాయిలలి కార్యక్రమంలో భాగంగా ఆళ్ళగడ్డ నియోజకవర్గ మైనార్టీ ప్రతినిధులతో మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్రా రెడ్డి పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ముస్లింల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం విస్మరిస్తుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఇమామ్ మరియు మౌజనుల బకాయిలను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ షబ్బీర్ హుస్సేన్, చాగలమర్రి మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ మహమ్మద్ సోహెల్, ఆళ్లగడ్డ మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జాబీర్, వైకాపా మండల ఉపాధ్యక్షులు ముల్లా ఖాదర్ బాషా, మండల యువజన అధ్యక్షులు పలిసా గారి పెయింటర్ షరీఫ్ , ఫయాజ్, అబ్దుల్లా, బురారుద్దీన్, బబ్లూ, గౌసు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లార్తి షేక్షావలి ఉరుసు ఉత్సవాలు

విశాలాంధ్ర-హొళగుంద: ఎల్లార్తి షేక్షావలి, షాషావలి ఉరుసు ఉత్సవాలు 19 నవక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షోయెల్, ఈవో ఇమ్రాన్ ఆదివారం తెలిపారు. స్వామివారి గంధం 18వన జరుగుతుందని 19న ఉరుసు 20వ తేదీన జియారత్కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని అన్నారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్గాలను అన్ని హంగులతో ముస్తాబు చేశామని భక్తులకు త్రాగునీరు, విద్యుత్, వసతి భవనాలు, వాహనాల పార్కింగ్ కోసం 5 ఎకరాల్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా భక్తులకు మరుగుదొడ్లు, స్నానపు గదులను కల్పిస్తామని భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఉరుసు ఉత్సవాలు లక్షలాదిమంది పాల్గొంటారని దర్గా నిర్వాహకుడు సాఫీర్ ఖాన్ తెలిపారు. ఉరుసు ఉత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసా మని వాల్ పోస్టర్లు విడుదల చేశామని అన్నారు. షేక్షావలి, షాషావలి దర్గాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశామని స్పష్టం చేశారు. గ్రామంలో పారుశుధ్యంలోకించకుండా అన్ని చర్యలు చేపట్టామని భక్తులకు అలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పిస్తామని సర్పంచ్ కురవ చాముండేశ్వరి పేర్కొన్నారు. బళ్ళారి, ఆదోని, గుంతకల్ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడపాలని ఆయా డిపో మేనేజర్ లకు విజ్ఞప్తి చేశారు. ఉర్సు ఉత్సవాలకు భక్తులు దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. దర్గాలను భక్తులు ప్రతి గురువారం, అమావాస్య రోజున అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక ఫాతిహాలు చదివిస్తారు. ఉరుసులో భక్తులు పూల చాదర్, గల్ఫులు భారీ ఊరేగిస్తూ దర్గాకు తమ మొక్కుబడిగా సమర్పిస్తారు అలాగే బెల్లం చక్కెరను దర్గాకు మొక్కుబడిగా చెల్లిస్తారు. కొబ్బరికాయ కొట్టి స్వామివారిని ప్రత్యేక ఫాతిహాతో పూజిస్తారు. ఉరుసు ఉత్సవంలో ఎలాంటి ఘర్షణలు లేకుండా భారీ బందోబస్తును సీఐ రవిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామని ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు.

ఘనంగా మిలాద్ ఉన్ నబీ, టీచర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆల్ మేవా ఆధ్వర్యంలో ప్రవక్త ముహమ్మద్ సల్లలాహు అలైహి వసల్లం జీవితం, సమాజంపై ఆయన ప్రభావం అను అంశంపై గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు ఇమ్రాన్ పాషా , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్. ముహమ్మద్ అబులైస్‌ల ఆధ్వర్యంలో స్థానిక కేఎన్ఎం మునిసిపల్ హైస్కూల్ నందు హెచ్ఎం అసదుల్లా హుస్సైని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా జనాబ్ హాఫీజ్ ఇసాక్, మౌలానా అబ్దుల్లా రషాది పాల్గొన్నారు. ఇంగ్లీష్, ఉర్దూ మీడియం 8,9,10వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీలో కేఎన్ఎం మున్సిపల్ హైస్కూల్, వైఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్,ములాన్ పేట, టెక్కేమున్సిపల్ స్కూల్, ఖలీల్ సిద్దికి హైస్కూల్ ల నుండి 76 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన 17మంది విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు, 4కన్సోలేషన్ బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, మేమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే గొప్ప వారి యొక్క జీవిత చరిత్రను పరిచయం చేయడం ద్వారా వారు సరైన దిశలో తమ జీవిత దిశను మలుచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం యావత్ మానవాళికి శాంతి మార్గాన్ని సహన ప్రవచనాలను చేకూర్చి మానవ మహోపకారిగా నిలిచారని, ఆయన సందేశం మన జీవితాలను రుజుమార్గంలో నడిపిస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యారంగంలో ఉత్తమ సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులు హాఫీజ్ షోయబుజమాన్, హెడ్మాస్టర్, సలీంనగర్ మునిసిపల్ స్కూల్, ఎస్.టి. ఆలియా పీఎస్ హెచ్ఎం ఎర్రగుంట్ల, బండిఆత్మకూరు మండలం ఆల్మేవ తరపున "ఉత్తమ ఉపాధ్యాయులుగా" శాలువ, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం, ఆల్మేవ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ మొహమ్మద్ రఫీ, అమీరుద్దిన్, మొహమ్మద్ గౌస్, జాకీర్, మునీర్ అహ్మద్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆవోపా విద్యానిధి రజతోత్సవ వేడుకల్లో టీజీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నగరంలోని ఆవోపా సేవా సదన్ లో జరిగిన ఆవోపా విద్యానిధి రజతోత్సవ వేడుకల్లో ఆదివారం. ముఖ్య అతిథిగా రాష్ట్ర పరిశ్రమలు ,వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆవోపా రజతోత్సవ వేడుకల లోగోను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. అలాగే రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు డైరెక్టర్లుగా నియమితులైన ఆర్యవైశ్యులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించిన సంస్థల్లో అత్యంత క్రమశిక్షణ గల సంస్థగా ఆవోప ముందుకు సాగుతుందని తెలిపారు. ఆర్యవైశ్య సామాజిక వర్గానికి సంబంధించి ఎన్నో సంస్థలు ఉన్నాయని, వాటి అన్నింటిలో అవోపా సంస్థ అన్ని ఇతర సంస్థలకు స్ఫూర్తినీ నింపే విధంగా కార్యక్రమాలు చేయబడుతుందని అభినందించారు. సమాజంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా సహాయం చేసేందుకు ముందుగా వచ్చేది ఆర్యవైశ్య సంస్థలు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతలుగా సహకరించిన వారందరికి ప్రత్యేకించి ధన్యవాదాలు తెలియజేశారు. ఇక విద్యార్థుల విషయానికొస్తే మార్కులు, ర్యాంకులకే పరిమితం కాకుండా మారిన పరిస్థితులకు అనుగుణంగా నిరంతరం విషయపరిజ్ఞానాన్ని పెంచుకొని ముందుకు సాగాలని తెలియజేశారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఈ పోటీ ప్రపంచంలో రాణించాలంటే నిరంతరం పుస్తకాలతో పాటు ఇతర అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రతన్ టాటా ఇన్నోవేషన్ ఏర్పాటు చేశామని వివరించారు. ప్రతి ఒక్కరూ మెరుగైన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు కనీసం 45 నిమిషాల పాటు ఫిజికల్ యాక్టివిటీని పాటించాలని, తద్వారా మానసిక ఒత్తిళ్లు తగ్గి చదువులో మరింత రాణించే అవకాశం ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో కూడా కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని, సుస్థిర ప్రభుత్వం ద్వారానే రాష్ట్రం మరింత సమగ్రంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 14 నెలల కాలంలోనే 11 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవన్నీ గ్రౌండింగ్ అయితే రాష్ట్రం పరిస్థితి మరో స్థాయికి వెళ్తుందని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న అవోపా మహిళలను రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అభినందించారు.

మహిళలలో ఆత్మవిశ్వాసం నింపేందుకే శిక్షణ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మహిళలలో ఆత్మవిశ్వాసం నింపేందుకే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని డిఎస్పి ప్రమోద్ తెలిపారు. రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో శక్తి కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ శక్తి బృందం మరియు తైక్వాండో అసోసియేషన్‌తో కలిసి పడక%శీ%ద్ల సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 15 రోజులపాటు మహిళా విద్యార్థినులకు సెల్ఫ్ డిఫెన్స్ ట్రైనింగ్ నిర్వహించారు. ఈ శిక్షణలో సుమారు 80 మంది విద్యార్థినులు పాల్గొని, తైక్వాండో ప్రాథమిక పద్ధతులను నేర్చుకున్నారు. శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ మాట్లాడుతూ ప్రతి అమ్మాయి తప్పనిసరిగా నేర్చుకోవలసిన విద్య సెల్ఫ్ డిఫెన్స్ అని ఇది ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, క్లిష్ట పరిస్థితుల్లో వారిని వారే రక్షించుకునే ధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. తైక్వాండో ట్రైనర్ చంద్రమౌళి విద్యార్థినులకు ఈవ్‌టీజింగ్, లైంగిక వేధింపులు, దాడుల వంటి సందర్భాల్లో తక్షణ ప్రతిస్పందన ఎలా ఉండాలో ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం మహిళల్లో శక్తిని పెంపొందించడం, వారి భద్రత పట్ల అవగాహన కల్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ టౌన్ సీఐ యుగంధర్, ఎస్ఐ నగీనా మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పా వెంచర్ కాలనీవాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : శిల్ప వెంచర్ కాలనీవాసుల సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి అన్నారు. ఆళ్లగడ్డలోని అహోబిలా ప్రైమ్ నేచర్ హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఆదివారం సాయంత్రం శిల్పానేకర్ హోమ్స్ క్లబ్ హౌస్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శిల్పా డెవలపర్స్ సంస్థ వారు ప్లాట్స్ అమ్మిన సమయంలో వారి కరపత్రంలో పొందుపరచిన సౌకర్యాలు కాలనీవాసులకు కల్పించడం లేదన్నారు. క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, జిమ్, ఇండోర్ గేమ్స్ గది సభ్యులకు అందుబాటులో ఉంచలేదన్నారు. అవుట్ డోర్ గేమ్స్ సౌకర్యం, సి. సి. కెమెరాలు, మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్లో నే కార్పస్ ఫండ్ కట్టమని ఒత్తిడి తెచ్చి 2023 నుంచి మనల్నే మైంటెనెన్సు తీసుకోమన్నట్లు చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారని తెలిపారు. శిల్పా యాజమాన్యం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కేపీవి సుబ్బారావు, శేఖర్ రెడ్డి , కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శతాధి ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ : రాష్ట్రీయ స్వయంసేవక సంఘము శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ఆర్ఎస్ఎస్ ప్రచారక్ రాము పేర్కొన్నారు. ఉయ్యాలవాడ కోదండ రామాలయంలో సంఘ కార్యకర్తలతో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ ను 1925 విజయదశమి రోజున డాక్టర్ హెగ్డే వార్ స్థాపించడం జరిగిందన్నారు. ఈ సంఘాన్ని స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. కాల ప్రవాహంలో మన జాతీయ జీవనంలో ప్రవేశించిన అనేక దోషాలను దూరం చేస్తూ సంఘటితమైన శీలవంతమైన సమర్థవంతమైన దేశంగా భారతదేశాన్ని పరమ వైభవ స్థితికి తీసుకెళ్లడం ముఖ్య ఉద్దేశంగా ఈ సంఘాన్ని డాక్టర్ జీ స్థాపించడం జరిగిందన్నారు. సమావేశంలో కళాశాల విద్యార్థుల ప్రచార ప్రముఖ్ పార్థసారథి రెడ్డి, ఆళ్లగడ్డ ప్రఖండ బజరంగ్దళ్ సంయోజక్ ఈశ్వర ప్రసాద్ రెడ్డి, ఆళ్లగడ్డ ఖండ ప్రచార ప్రముఖు సాయి కృష్ణ, సహ ప్రముఖ్ తంబళ్ల మోహన్ కృష్ణ మండలంలోని అన్ని గ్రామాల నుండి స్వయం సేవకులు పాల్గొన్నారు.

సాంప్రదయాలను కాపాడడమే లక్ష్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : హిందూ సంస్కృతి, సాంప్రదయాలను కాపాడడమే లక్ష్యమని విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయం నందు విజయదశమి ఉత్సవాలను నిర్వహణపై ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయదశమి ఉత్సవాలను విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరవ రమాకాంతరెడ్డి, సురేష్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.